దిన పత్రిక తొలి సమయం

బుధవారం , 18 - 3 -2026

# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి మృతి

## జాటోత్ లచ్చా నాయక్ మృతి నివాళులర్పించిన శ్రీరామ్ నాయక్, రఘు రామ్ నాయక్



**తొలి సమయం మహబూబాబాద్ మర్చి 15**

జిల్లా గూడూరు మండలంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి జాటోత్ లచ్చా నాయక్ (95) మరణించగా, యువ నాయకులు శ్రీరామ్ నాయక్, రఘురామ్ నాయక్ వారి నివాసానికి (మచ్చర్ల) చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో అత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని అన్నారు లచ్చా నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# గిరిజన ఆశ్రమ పారశాలను తనిఖీ చేసిన గిరిజన శాఖ అధికారి గుగులో దేశి రామ్ నాయక్



**తొలి సమయం మహబూబాబాద్ మర్చి 15:**

స్నేహ శబరిష్, ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి గూడూరు మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గుగులోత్ దేశీ రామ్ నాయక్, (ఏహెచ్ఎస్) వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థినిలతో స్వయంగా మాట్లాడి అందుతున్న సౌకర్యాలు, విద్యా బోధనలు, ఆహార పదార్థాలు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ నిబంధనల మేరకు కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, విద్యార్థినీ యొక్క హాజరు శాతం పక్కాగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక తరగతులు, నూతన టెక్నాలజీ వినియోగించి ప్రతి సబ్జెక్టు పై మెలుకువలు నేర్పి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు, పిల్లలకు, భోజనం సిద్ధం చేస్తే సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, సూచించారు,హాజరు పట్టిక, స్టాక్ రిజిస్టర్, ఇండెంట్ రిజిస్టర్, లను తనిఖీ చేశారు, హెల్త్, ఎడ్యుకేషన్, సానిటేషన్ , న్యూట్రిషన్లపై పిల్లలకు అవగాహన కల్పించాలని దేశీ రామ్ నాయక్, ఉపాధ్యాయులకు సూచించారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం



**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 17**

పీఎం శ్రీ శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో నేడు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకర్షణీయమైన బోధనభ్యాసన సామాగ్రి తయారుచేసుకొని బోధన చేశారు. ప్రధానోపాధ్యాయిరాలిగా రిషిత, మండల విద్యాధికారిగా భువనేశ్వర్, జిల్లా విద్యాధికారిగా జశ్వంత్ వ్యవహరించారు. అత్యుత్తమ బోధన చేసిన పావనికి ప్రథమ బహుమతి, హేమలతకి ద్వితీయ బహుమతి, భానుకి తృతీయ బహుమతి లభించింది. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్పర్సన్ శ్రీమతి మల్లీశ్వరి , మండల విద్యాధికారి శ్రీ టి. హనుమంతు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జ్యోతి , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేష్ , వార్డు మెంబర్ శ్రీ భాస్కర్ , మాజీ ఎంపీటీసీ శ్రీ ఎల్ల స్వామి , కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీహరి రాజు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోహన్ రాజు , ఉపాధ్యాయులు శ్రీ వసంతపురం రాజు , శ్రీ దామోదర్ గారు, శ్రీమతి సమీన్ బేగం , బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాసులు , ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి తస్లీం బేగం గారు, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయినిలు, శ్రీరంగాపూర్ మరియు పెబ్బేరు మండలాలలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి

**తొలి సమయం మహబూబాబాద్ మర్చి 15:**

తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో 16.3.2026.న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కు మెమోరండం ఇవ్వడం ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కేతరాజు ఉప్పలయ్య మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగుల అవకాశాలు కల్పించాలని అ కళాకారులకు బస్సు రాయితీ కల్పించాలని, ఉద్యమ కళాకారులకు ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్లు నిర్మించాలని,వృద్ధ కళాకారులకు 10,000 పెన్షన్ ఇవ్వాలని బీమా సౌకర్యం కల్పించాలని,ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలలో అవకాశాలు కల్పించాలని, మహబూబాద్ పట్టణం జిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో కూడినటువంటి ఆడిటోరియం నిర్మించాలని, వారు డిమాండ్ చేశారు ఈ ఈ కార్యక్రమంలో ఉద్యమ కళాకారులు మరియు తెలంగాణ ప్రజానాట్యమండలి మ జిల్లా కళాకారులు కట్లోజు పాండురంగ చారి,తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా



అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర వేణు కేదాస్ రమేష్ మరియు జి వీరన్న పులి యాకన్న తదితర కళాకారులు పాల్గొన్నారు

# పొగుళ్లపల్లిలో సీసీ నిఘా

## శాంతిభద్రతలే లక్ష్యం

## ఎస్సై రాజ్ కుమార్






**తొలి సమయం కొత్తగూడ 17 మార్చి**

కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి గ్రామంలో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టారు. గ్రామం ఇప్పుడు పూర్తిగా 'మూడో కంటి' నిఘాలోకి రావడంతో ప్రజల్లో భద్రతాభావం పెరిగింది అని ఎస్సై రాజ్ కుమార్ అన్నారు.గ్రామంలో నేరాలను నియంత్రించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నూనావత్ ఈర్య, ఎస్ఐ రాజు కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించి పట్టుకోవడంలో ఇవి పోలీసులకు అదనపు బలాన్ని ఇస్తాయని తెలిపారు.అదేవిధంగా, ప్రతి ఇంటి ముందు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే గ్రామ భద్రత మరింత మెరుగవుతుందని గ్రామస్థులకు సూచించారు.

# పంచాయతీ సిబ్బందిల ముందస్తు అరెస్టులు



**తొలి సమయం కొత్తగూడ 17 మార్చి 2026**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి వెళ్లకుండా గ్రామ పంచాయతీ సిబ్బందిని పోలీసులు అడ్డుకున్నారు. నిరసనలో పాల్గొనేందుకు సిద్ధమైన పలువురు సిబ్బంది, నాయకులను పోలీసులు తెల్లవారుజామునే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే హైదరాబాద్‌కు వెళ్తున్నామని తెలిపారు. ముందస్తు అరెస్టులు చేసి ఉద్యమాన్ని అణచి వేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అయితే ఇలాంటి చర్యలతో తమ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.అరెస్టయిన వారిలో పంచాయతీ సిబ్బంది బాల శంకర్, గూడెల్లి రవి, ఏరా రామచంద్ర, బొక్క ప్రశాంత్, మిడతపల్లి రజిత, వెంకటేష్ ఉన్నారు.